క్లుప్తంగా

సీపీఎం నుంచి వెంకన్న బహిష్కరణ

నర్సంపేట : సీపీఎం నెక్కొండ మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్నను పార్టీ నుంచి బహిష్కరణ చేస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించి, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున పార్టీ నుంచి బహిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఇక నుంచి సీపీఎంకు వెంకన్నకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి



నెక్కొండ: రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరను పొందాలని స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్‌రావు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ మోడెం సురేష్, ఏఈఓ వసంత, మార్కెట్ సూపర్‌వైజర్లు జ్యోతిప్రకాశ్, భాస్కర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఖాదీర్ ఉత్సవాలు



పర్వతగిరి: మండలంలోని తురుకల సోమారంలో శనివారం ఖాదీర్ ఉత్సవాలను ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. హజ్రత్ మాషుక్ ఏ రబ్బానీ చిల్లా వద్ద గ్యార్మీ ఉత్సవాలు ఏర్పాటు చేయగా గ్రామస్తులు తరలి వచ్చారు. కమిటీ అధ్యక్షుడు షేక్ రబ్బానీబాబా మాట్లాడుతూ ఉత్సవాలను తిలకించేందుకు కులమతాలకతీతంగా ప్రజలు తరలివస్తారన్నారు. కార్యక్రమంలో మహ్మద్ అలీ, సర్పంచ్ నారయ్య, శ్రీనివాస్, షమీర్‌పాషా పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నారావుపేట: మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో విద్యుత్ తీగలను సరిచేస్తున్నందున ఆదివారం, సోమవారంవిద్యుత్ సరఫరాలో అంతరా యం ఉంటుందని ఏఈ జోగానంద్ శనివారం తెలిపారు. చెన్నారావుపేట, మగ్దుంపురం ఫీడర్ల పరిధిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు సరఫరా నిలివేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

యూత్ మండల కార్యదర్శిగా సత్యం



చెన్నారావుపేట: బీఆర్ఎస్ యూత్ విభాగం మండల కార్యదర్శిగా పాపయ్యపేటకు చెందిన కన్నం సతీష్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు ఆ పార్టీ యూత్ మండల ఇన్‌చార్జ్ కంది కృష్ణ చైతన్యరెడ్డి తెలిపారు. సతీష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే పెద్దికి, మండల ఇన్‌చార్జ్ కృష్ణ చైతన్యరెడ్డికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫుడ్ పాయిజన్‌తో గేదె మృతి

ఖానాపురం : పశువులకు అందించే దాణా తిని గేదె మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. టీకుల తండాకు చెందిన బోడ వీరన్న మూడు పశువులను పెంచుకుంటున్నాడు. ఇటీవల ఓ కంపెనీకి చెందిన పశుదాణా బస్తాలను తీసుకొచ్చాడు. రెండు రోజుల క్రితం పశువులకు పెట్టడంతో ఫుడ్ పాయిజన్ జరిగి పశువులు అనారోగ్యం పాలయ్యాయన్నారు. ఇందులో రూ.70 వేల విలువ చేసే గేదె మృతి చెందిందని తెలిపాడు. ఈ విషయంపై పశువైద్యాధికారి శ్రీలక్ష్మిని వివరణ కోరగా ఫుడ్‌పాయిజన్ అనే విషయాన్ని చెప్పలేమని తెలిపారు.

'రైతు బంధు ఆపాలని కోరలేదు'

చెన్నారావుపేట: రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ పార్టీ కోరలేదని, ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ 2 లోపు రైతు బంధు, నగదును రైతుల ఖాతాల్లోకి బదిలి చేయాలని కోరారే తప్ప నిలిపివేయాలని కాదన్నారు. కాంగ్రెస్‌కు వస్తున్న జనాదరణ చూసి అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

● ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న పలు పార్టీల నేతలు

నర్సంపేట/ఖానాపురం/దుగ్గొండి/నల్లబెల్లి: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం 16వ వార్డుకు చెందిన 30 మంది యువకులు, 10 కుటుంబాలు, ఖానా పురం మండలం మంగళవారిపేట, దుగ్గొండి మండలం పొనకల్‌కు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్, బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి పెద్ది సుదర్శన్‌రెడ్డి కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్ది గెలుపునకు కృషి చేయాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని రామాలయం గుడిలో పెద్ది గెలుపు కోరుతూ శనివారం పూజలు నిర్వహించారు. అనంతరం 13వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, క్లస్టర్ బాధ్యులు విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు రాయిడి దుశ్యంత్‌రెడ్డి, కౌన్సిలర్ మల్లీశ్వరిఓంప్రకాశ్, రాజుయాదవ్, మాజీ కౌన్సిలర్ బండి రమేష్, పాల్గొన్నారు. దుగ్గొండి మండలంలోని పొనకల్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ డీసీసీ సభ్యుడు బుస్సారి బాబురావు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వచ్చి అసత్య ప్రచారాలు చేస్తున్నారని..వారి మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్ఎస్ మండల నాయకుడు వెంకటేశ్వర్లు అన్నారు.



దుగ్గొండి: బాబురావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ప్రజలకు సేవ చేసేందుకే వచ్చాం



కేశవాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ఝాన్సీరెడ్డి

రాయపర్తి: తాము డబ్బులు సంపాదించేందుకు అమెరికా నుంచి రాలేదని సొంత నియోజకవర్గంలోని ప్రజలకు సేవలందించేందుకే వచ్చామని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జింకురాంతండా, ఎర్రకుంటతండా, కేశవాపురం, కొలన్‌పల్లి, ఆరెగూడెం, కొండూరు, బురహాన్‌పల్లి గ్రామాల్లో తన కోడలు అనుమాండ్ల యశస్వినిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు కేసులకు భయపడవద్దని కాల్ చేస్తే ఇట్టే వస్తానని హామీ ఇచ్చారు. పాలకుర్తిలో మంత్రిగా ఎర్రబెల్లి దయాకర్‌రావు అభివృద్ధి చేసిందేమీలేదన్నారు. కార్యక్రమాల్లో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, నిరంజన్‌రెడ్డి, ముత్తినేని సోమేశ్వర్‌రావు, వెంగళ్‌రావు, సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్,వెంకటేశ్వర్లు, మహేందర్‌రెడ్డి, కృష్ణమాచార్యులు, రత్నాకర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, మల్లయ్య, బాబు, కుమారస్వామి, ఎల్లయ్య, మునిత, రాజు, యాకయ్య పాల్గొన్నారు.

'చల్లా' గెలుపునకు కృషి చేయాలి



గీసుకొండ: పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మరో మారు గెలిపించడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్, విలీన గ్రామాల ఎన్నికల ఇన్‌చార్జ్ చింతం సదానందం అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ గొర్రెకుంటలో బూత్ కమిటీల ఏర్పాటు కోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుంకరి శివ, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేష్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్‌రెడ్డి, గోలి రాజయ్య, లవ్ రాజు, రవీందర్, కిషోర్‌కుమార్, జన్ను నర్సయ్య పాల్గొన్నారు.

కంటివైద్య శిబిరానికి అనూహ్య స్పందన



రోగులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు సింధూర, జీవీ రమణారెడ్డి

నెక్కొండ : అన్ని అవయవాల్లోకెల్లా నయనం (కన్ను) ప్రధానమని రోహిణి ఆస్పత్రి వైద్యుడు ఘంటా వెంకటరమణారెడ్డి, శరత్ మ్యాక్సివిజన్ ఆస్పత్రి కంటి వైద్యులు డాక్టర్ సింధూర అన్నారు. స్థానిక రోహిణి ఆస్పత్రిలో శనివారం శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 425 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని, 120 మందికి పైగా ఆరోగ్యశ్రీ సౌకర్యంతో ఉచిత కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించామని పేర్కొన్నారు. ప్రతీ నెల ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. సింధూర మాట్లాడుతూ ఎలాంటి కంటి సమస్యలు వచ్చిన తక్షణమే వైద్యులు సంప్రదించాలని సూచించారు. వైద్య సిబ్బంది అశోక్, మహేందర్, సతీష్, అజయ్, లక్ష్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవి, కనకరాజు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి పరామర్శ



రాయపర్తి: మండలంలోని వాంకుడోతు తండాకు చెందిన వాంకుడోతు బీకమ్మ అనారోగ్యంతో మృతిచెందగా బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి పూస మధు, సర్పంచ్ కునుసోతు సరితసజ్జన్ ఉన్నారు.

పార్టీబలోపేతంకోసం కృషి చేయాలి...

పార్టీ బలోపేతంతో పాటు పథకాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు కోరారు. శనివారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రామాల నాన్‌లోకల్ ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు.

సాదా సీదాగా కొనసాగిన మండల సభ



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ సౌజన్య

గీసుకొండ: మండల సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాదా సీదాగా సాగింది. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ బీమగాని సౌజన్య అధ్యక్షతన జరిగిన సభలో 21 పంచాయతీల్లో కేవలం దస్రుతండా సర్పంచ్ కేలోతు సరోజన సమావేశానికి హాజరయ్యారు. రుణమాఫీ, గృహలక్ష్మి, పండ్ల తోటల పెంపకంపై రాయితీ తదితర అంశాలపై చర్చించారు. ఎన్నికల నిబంధనల మేరకు ఎవరైనా రూ. 50 వేలకు మించి తమ వెంట తీసుకుని వెళ్లవద్దని ఎంపీడీఓ వీరేశం పేర్కొన్నారు. సభలో జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, వైస్ ఎంపీపీ రడం శ్రావ్య, ఎంపీటీసీలు వీరారావు, రజిత, కోమల, గోపాల్, రజిత, కోఆప్షన్ సభ్యులు పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



పల్లారుగూడలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మంద రాజు

సంగెం: మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు పిలుపు నిచ్చారు. నవంబర్ 18న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కరపత్రాలను శనివారం మండలంలోని పల్లారుగూడలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా మాజీ అధ్యక్షుడు చాతల్ల రమేష్, నాయకులు పోడేటి యాకయ్య, మల్లేష్, బిక్షపతి, బాబు, యాకయ్య, మొగిలి, ఎల్లయ్య, రాజు పాల్గొన్నారు.

సిద్ధేశ్వరాలయంలో సత్యనారాయణస్వామి వ్రతాలు



పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మహేందర్

చెన్నారావుపేట: స్థానిక సిద్ధేశ్వరాలయంలో తిరుమల, తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భిక్షమయ్యశాస్త్రీ, సాయిశాస్త్రీలు శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఎస్సై తోట మహేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కంది విజయగోపాల్‌రెడ్డి, టీడీడీ ధర్మ ప్రచారకులు దాస్యం రంగనాథాచార్యులు, రేణుక, రూపవతి, రవికోటిమతం, రమేష్, రమేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సంజీవరెడ్డికి బీజేపీ నాయకుల సన్మానం



నర్సంపేట: బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు బీరం సంజీవరెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి నాంపల్లి బీజేపీ కార్యాలయంలో ఈటల రాజేందర్, గరికపాటి మోహన్‌రావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు బీరం సంజీవరెడ్డిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

ప్రజలను కాపాడేందుకే కోతుల పట్టివేత



కోతులను పట్టించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

రాయపర్తి: కోతుల కష్టాల నుంచి రైతులను ప్రజలను కాపాడేందుకే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక చొరవ చూపినట్లు బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు తెలిపారు. శనివారం మండలకేంద్రంలో మంత్రి సొంత ఖర్చులతో కోతులను పట్టి అడవుల్లో వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు మూనావత్ నర్సింహనాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల ప్రధానకార్యదర్శి మధు, సర్పంచ్ నర్సయ్య, ఎంపీటీసీ రాంచందర్, సుధాకర్, తదిరతులు పాల్గొన్నారు.

దైవదర్శనం నిలిపివేత



ప్రధాన ద్వారాన్ని మూసివేస్తున్న అర్చకులు

నల్లబెల్లి: చంద్ర గ్రహణం సందర్భంగా మండలంలోని దేవాలయాల్లో మహాహారతి అనంతరం భక్తుల దైవదర్శనాలను నిలిపివేశారు. స్థానిక శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ శ్రీనివాసశర్మ ఆలయ ప్రధాన ద్వారాన్ని సాయంత్ర 5 గంటల 30 నిమిషాలకు మూసివేపినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం మోక్షకాలంలో ఆలయ ప్రధాన ద్వారం తెరిచి మహాసంప్రోక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం స్వామి వారిని భక్తులు దర్శించుకోవచ్చని పేర్కొన్నారు.

ప్రభుత్వం రాగానే పథకాల అమలు



నర్సంపేట : సమావేశంలో మాట్లాడుతున్న దొంతి



చెన్నారావుపేట: పార్టీలో చేరుతున్న నాయకులు

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరెడ్డి

నర్సంపేట/నర్సంపేట రూరల్/ చెన్నారావుపేట/ దుగ్గొండి/: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని పార్టీ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని 15వ వార్డు పాకాల సెంటర్‌కు చెందిన 20 కుటుంబాలు, చెన్నారావుపేట, దుగ్గొండి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో దొంతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. చెన్నారావుపేట ఎంపీపీ బాదావత్ విజేందర్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డిలు శనివారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించారు.

ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగుతా

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు



ఆలయంలో పూజలు చేస్తున్న కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట: బీఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజల ఆశీర్వాదంతో తాను ముందుకు సాగుతానని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించడంతో శనివారం ఆయన పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఇల్లంద శివారులోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గీత కార్మికుల కుల దేవత కాట మయ్య ఆలయంలో సైతం ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహా నికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమి లేదన్నారు. సోనియా గాంధీకి తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించి కానుకగా ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని ఎక్కడికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అదే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వెళితే గ్రామంలోకి రాకుండా తరమికొడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు బొంపెల్లి దేవేందర్ రావు, కుందూరు వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకన్న, కుమారస్వామి, సుధీర్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, చోటేమియా, ప్రభాకర్‌గౌడ్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలి



కవాతు నిర్వహిస్తున్న పోలీస్ బలగాలు

చెన్నారావుపేట: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని నెక్కొండ సీఐ హతిరామ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర బలగాల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న, అల్లర్లకు పాల్పడిన, రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై తోట మహేందర్, బీఎస్ఎఫ్ ఎస్సై తారచంద్రన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే దళితులకు న్యాయం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీడీఎఫ్ నాయకులు

ఖానాపురం: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే దళితులకు సముచిత న్యాయం జరిగిందని టీడీఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దబ్బెట శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ దళిత ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ముద్రించిన వాల్‌పోస్టర్లను మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, టీడీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య



హర్షవర్ధన్ (ఫైల్)

కాశిబుగ్గ: వ్యవసాయ పనులు చేయడం ఇష్టంలేక ఓ యువకుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇంటికన్నె– నెక్కొండ రైల్వే స్టేషన్ల మధ్య శనివారం చోటుచేసుకుంది. జీఆర్పీ సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేటకు చెందిన వడ్డే హర్షవర్ధన్ (19) 2020–21వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫెయిలై ఇంట్లో ఉంటూ వ్యవసాయ పనులు చేస్తున్నాడు. మళ్లీ పరీక్షలు రాసినా పాస్ కాలేదు. దాంతో వ్యవసాయ పనులు చేయడం ఇష్టం లేక జీవితంపై విరక్తి చెంది మడిపల్లి రైల్వే గేటు సమీపంలో గుర్తుతెలియని రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. డిప్యూటీ ఎస్ఎస్ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రాజు శనివారం కేసు నమోదు చేశారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం కిరణ్‌కుమార్

రాయపర్తి: మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కిరణ్‌కుమార్ కోరారు. శనివారం రాయపర్తి మండలకేంద్రంలోని మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ ద్వారా ఉషోదయ మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్నిఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీఎస్ చైర్మన్ గూడ మమత, వైస్‌చైర్మన్ పుల్లూరి యామిని, ఎఫ్‌పీసీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, సీసీ అనిత, ఎఫ్‌పీసీ సీఈఓ వశపాక విజయ్‌కుమార్, అకౌంటెంట్ మేర్గు రామ్, ఎంఎస్ అకౌంటెంట్ శైలజ, శారద, స్వరూప, యాకయ్య పాల్గొన్నారు.